అధ్యాయం – 13

# పాలసీ దశలో పత్రములు

కరుణకాలం లేదా అనుగ్రహ అవధి (Grace period): ప్రీమియం చెల్లింపు తేది నుండి 31 రోజులు లేదా ఒక నెలకు తక్కువ కాకుండా.

పాలసీ లాప్స్ మరియు పునరుద్ధరణ: ప్రీమియంలు చెల్లించని కారణంగా రద్దు అయిన పాలసీని అమలు లోనికి తెచ్చుట.
సాధారణ పునరుద్ధరణ: బకాయిలను వడ్డీతో పాటు చెల్లిస్తూ, ఆరోగ్యస్థితి ప్రకటన లేదా/మరియు వైద్య పరీక్షకు హాజరగుట.
ప్రత్యేక పునరుద్ధరణ: పాలసీ ప్రారంభ తేదీని 2 సం.ల లోపు లాప్స్ కాలానికి సరిచేసి, పాలసీని అమలులోకి తెస్తారు.
లోన్ కమ్ రివైవల్: ఏక కాలంలో పాలసీపై ఋణం ను మంజూరు చేసి, ఆ సొమ్మును పునరుద్ధరణ కోసం సర్దుబాటు చేస్తారు.
వాయిదా పునరుద్ధరణ: బకాయి ప్రీమియంలను 2 సం.లు లేదా అంతకన్నా ఎక్కువ సం.లలో చెల్లించేందుకు అనుమతిస్తారు.

నష్ట రహిత షరతులు ( Non forfeiture Provisions): భారతీయ బీమా చట్టం (సెక్షన్ 113) ప్రకారం వరుసగా కనీసం 3 సం.లు ప్రీమియంలు చెల్లిస్తే, ఆ పాలసీ సరెండర్ విలువను కలిగి ఉంటుంది. సరెండర్ చేయకుంటే, తగ్గించిన చెల్లింపు విలువ పాలసీగా (Reduced Paid Up) అది పరిగణించ బడుతుంది.

సరెండర్ విలువ (స్వాధీన విలువ): 3 సం.ల పాటు ప్రీమియం చెల్లించిన పాలసీలకు సరెండర్ చేసుకునే అవకాశం కలదు.
పాలసీ రుణాలు: 3 సం.ల పాటు ప్రీమియం చెల్లించిన పాలసీలపై పాలసీ బాండు పూచీతో పాలసీదారుడు ఋణం తీసుకొనవచ్చు.
ముందస్తు ముగింపు (Foreclosure): తీసుకున్న ఋణం మరియు వడ్డీ పాలసీ విలువ కన్నా ఎక్కువ అయినచో పాలసీ రద్దు అవుతుంది.

నామినేషన్: బీమా చట్టం 1938లోని సెక్షన్ 39 ప్రకారం, పాలసీదారుడు తన మరణం తరువాత పాలసీ సొమ్మును తీసుకొనడానికి ఒకరిని లేదా కొంత మందిని నామినేట్ చేసుకోవచ్చు. నామినీ మైనర్ అయినచో ఓ గార్డియన్ (అప్పాయింటీ)ని నియమించాలి.
అసైన్ మెంట్: బీమా చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం, పాలసీదారుని యొక్క పాలసీ హక్కుల బదిలీనే అసైన్ మెంట్ అంటారు. అసైన్ మెంట్ బీమా కంపెనీకి తప్ప ఇంకెవరికి చేసినా నామినేషన్ రద్దు అవుతుంది. హక్కులను బదిలీ చేసిన వ్యక్తిని అస్సైనర్ అని, బదిలీ చేయించుకున్న వ్యక్తిని అస్సైనీ అని అంటారు.
నిబంధనలతో కూడిన అసైన్ మెంట్: పరిపక్వతతేదీన బీమాదారు జీవించి ఉన్నా, అస్సైనీ మరణించినా పాలసీహక్కు బీమాదారుకు తిరిగివస్తుంది.
సంపూర్ణ అసైన్ మెంట్: అస్సైనీ రీ-అసైన్ చేస్తే తప్ప, ఎలాంటి పరిస్థితుల్లోనూ పాలసీపై అస్సైనర్ హక్కులు వెనక్కురావు.

డూప్లికేట్ పాలసీ: పాలసీదారుడు పాలసీ బాండు పోగొట్టుకొన్నట్లైతే, నిర్ణీత ఫీజు చెల్లించి డూప్లికేట్ పాలసీ బాండు పొందవచ్చు.
సవరణలు లేదా మార్పులు (Alteration) : పాలసీ నియమ నిబంధనలలో మార్పులు కొన్ని షరతులకు లోబడి మార్పులు కోరవచ్చు. Term Reduction, Sum Assured Reduction, Mode Alteration, Date of Commencement Change, Policy Splitting, Riders, Nomination, Assignment, Address Change, Age Admission.

01. ఎలాంటి సందర్భాల కింద పాలసీదారు ఓ నియమితుడిని (అప్పాయింటీ) నియమించాల్సిన అవసరం ఉంటుంది ?
   - A) బీమా చేసిన వ్యక్తి మైనర్ అయితే
   - B) నామినీ మైనర్ అయితే
   - C) పాలసీదారు మానసిక స్థితి సరిగ్గా లేకుంటే
   - D) పాలసీదారు అవివాహితుడు అయితే — B

02. క్రింది ప్రకటనలలో నామినేషన్ కు సంబంధించి ఏ ప్రకటన తప్పు ?
   - A) ఋణం కోసం బీమా సంస్థకు పాలసీని తిరిగి అసైన్ చేస్తే, పాలసీ నామినేషన్ రద్దు చేయబడదు
   - B) పాలసీ కొనుగోలు లేదా తదనంతర సమయంలో నామినేషన్ చేయవచ్చు
   - C) పాలసీలో అంగీకారం చేయడం ద్వారా నామినేషన్ మార్చవచ్చు
   - D) క్లెయిం పైన నామినీకి పూర్తి హక్కులు ఉన్నాయి — D

03. గ్యారంటీ కలిగిన సరెండర్ విలువను సంపాదించుకునే క్రమంలో, ఎంత కాలం పాటు ప్రీమియంను చట్ట ప్రకారం చెల్లించాలి ?
   - A) కనీసం 2 వరుస సంవత్సరాల వరకు ప్రీమియంలను చెల్లించాలి
   - B) కనీసం 3 వరుస సంవత్సరాల వరకు ప్రీమియంలను చెల్లించాలి
   - C) కనీసం 4 వరుస సంవత్సరాల వరకు ప్రీమియంలను చెల్లించాలి
   - D) కనీసం 5 వరుస సంవత్సరాల వరకు ప్రీమియంలను చెల్లించాలి — B

04. పాలసీ కాలాతీతమైనట్టు (policy lapse) ఎప్పుడు భావిస్తారు ?
   - A) ప్రీమియంను గడువు తేదీ నాటికి చల్లించకుంటే
   - B) ప్రీమియంను గడువు తేదీకి ముందు చల్లించకుంటే
   - C) ప్రీమియంను కరుణ కాలం (Grace Period) రోజుల తరువాత కూడా చెల్లించకుంటే
   - D) పాలసీ సరెండర్ చేస్తే — C

05. బీమా పాలసీ కరుణ కాలానికి (Grace Period) సంబంధించి కింది ప్రకటనల్లో ఏది సరైనది ?

A) కరుణ కాలం ప్రామాణిక నిడివి నెల రోజులు
B) కరుణ కాలం ప్రామాణిక నిడివి 30 రోజులు
C) కరుణ కాలం ప్రామాణిక నిడివి నెల రోజులు లేదా 30 రోజులు
D) కరుణ కాలం ప్రామాణిక నిడివి నెల రోజులు లేదా 31 రోజులు D

06. గడువు తేదీలోపు ప్రీమియం చెల్లించకుండా, పాలసీదారు కరుణ కాలం (Grace Period) మధ్యలో చనిపోతే ఏం జరుగుతుంది ?

A) గడువు తేదీ నాటికి ప్రీమియం చెల్లించని కారణంగా బీమా సంస్థ ఆ పాలసీని చెల్లనిదిగా పరిగణించి, క్లెయిమ్ ను తిరస్కరిస్తుంది
B) బీమా సంస్థ క్లెయిమ్ ను చెల్లించి, చివరి చెల్లించని ప్రీమియంను మాఫీ చేస్తుంది
C) బీమా సంస్థ చివరి చెల్లించని ప్రీమియంను తీసివేసి, క్లెయిమ్ ను చెల్లిస్తుంది
D) చెల్లించని ప్రీమియంతో పాటు దానికి బ్యాంకు పొదుపు వడ్డీ రేటు రెండు శాతం కన్నా ఎక్కువ వడ్డీతో కలిపి తీసుకుని మిగిలిన క్లెయిమ్ సొమ్మును చెల్లిస్తుంది C

07. కాలాతీతమైన పాలసీ పునరుద్ధరణ సందర్భంగా, కింది లక్షణాలలో దేనిని బీమా కంపెనీ అత్యంత ప్రాముఖ్యం కలిగినదిగా పరిగణిస్తుంది ? బాగా ఖచ్చితమైన సమాధానాన్ని ఎంచుకోండి.

A) పునరుద్ధరణ సమయంలో బీమా చేయగల సామర్థ్యానికి సాక్ష్యం
B) బీమా కంపెనీకి రిస్కులో పెంపునకు దారితీసే పాలసీ పునరుద్ధరణ
C) చెల్లించని ప్రీమియంలు వడ్డీతో పాటు చెల్లింపు
D) నిర్దిష్ట కాల పరిమితి పరిధిలోపు పునరుద్ధరణ దరఖాస్తును బీమా చేసిన వారు సమర్పించడం A

08. ఓ బీమా పాలసీ కోసం, నామినేషన్ ను బీమా చట్టం, 1938 లోని ________ కింద అనుమతిస్తారు.

A) సెక్షన్ 10
B) సెక్షన్ 38
C) సెక్షన్ 39
D) సెక్షన్ 45 C

09. బీమా కంపెనీ నుంచి ఋణం తీసుకున్న పాలసీకి సంబంధించి కింది ప్రకటనలలో ఏది సరికాదో చెప్పండి ?

A) పాలసీని బీమా కంపెనీకి అనుకూలంగా అసైన్ చేయాల్సి ఉంటుంది
B) బీమా కంపెనీకి అనుకూలంగా పాలసీని అసైన్ మెంట్ చేసినందున అలాంటి పాలసీ నామినేషన్ రద్దవుతుంది
C) పాలసీలోని బీమా సంస్థ ప్రయోజనం పరిధి వరకు నామినీ హక్కులు దెబ్బతింటాయి
D) పాలసీ ఋణం సాధారణంగా పాలసీ సరెండర్ విలువ శాతానికి పరిమితం చేయబడుతుంది B

10. బీమా పాలసీ అసైన్ మెంట్ కు సంబంధించి కింది ప్రకటనలలో ఏది సరి కాదో చెప్పండి ?

A) సంపూర్ణ అసైన్ మెంట్ విషయంలో, అసైనీ చనిపోయిన సందర్భంగా పాలసీ టైటిల్ మృతి చెందిన అసైనీ స్థిరాస్తిలో భాగం అవుతుంది
B) ఓ జీవిత బీమా పాలసీ అసైన్ మెంట్ ను పాలసీ లోని (ఆస్తిలాగా) హక్కు, టైటిల్, ప్రయోజనం హక్కులను ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి బదిలీ చేసే చర్యను సూచిస్తుంది
C) పాలసీదారు అసైన్ మెంట్ కు సంబందించిన నోటీసును బీమా సంస్థకు ఇవ్వడం తప్పనిసరి
D) సంపూర్ణ అసైన్ మెంట్ విషయంలో, పాలసీ కాలపరిమితి సందర్భంగా బీమా చేసిన వ్యక్తి చనిపోయే పరిస్థితుల్లో పాలసీని తిరిగి బీమా చేసిన వ్యక్తి ప్రయోజకులకు తిప్పి పంపించడం తప్పించి, పాలసీ గడువు కాలం వరకు పూర్తిగా అసైనీకి సంబందించినదిగానే ఉంటుంది D

11. ఈ క్రింది పాలసీ సవరణలలో దేనిని బీమా కంపెనీ అనుమతిస్తుంది ?

A) పాలసీని రెండు లేక అంతకన్నా ఎక్కువ పాలసీలుగా విడగొట్టడం
B) ప్రీమియం చెల్లింపు కాలం పెంపు
C) లాభదాయక పాలసీ నుంచి లాభ రహిత పాలసీకి మార్పు
D) బీమా మొత్తం పెంపు A